# తాటికోల పద్మావతి

ఆ రోజు ఆదివారం కావడంతో గార్డెన్స్‌లో ఉన్న వెంకటేశ్వరస్వామి గుడికి ప్రతి రోజు కన్నా ముందుగా బయలుదేరాడు చలపతి. ఆలస్యం అయితే కూర్చోవడానికి కుర్చీలు ఖాళీ ఉండవు. అందులోనూ ఈ రోజు అన్నమయ్య సంకీర్తనల సంగీత విభావరి కార్యక్రమం ఉంది. మాధవ రావుకి సంగీతమంటే చాలా ఇష్టం. ఇద్దరూ గుళ్లోనే కాలక్షేపం చేస్తారు. నాలుగు రోజుల నుంచి మాధవరావు రావడంలేదు. కారణం ఏమిటో తెలియదు. ఒకసారి ఇంటికి వెళ్లి చూసి అటునుంచి గుడికి వెళ్దామని అనుకొంటూ అటు తిరిగాడు చలపతి.

మాధవరావు ఇల్లు అటువైపే. కాకపోతే ఆరవ లైను. రెండవ లైను మధ్యలో గుడి ఉంది. ఆ కాస్త దూరం నడిచి వెళ్లడం కష్టం కాదులే అనుకుంటూ మిత్రుడ్ని చూడాలని బయలుదేరాడు.

గేటు తీసుకుని మెల్లగా లోపలికి అడుగు పెట్టాడు. వాకిలి ముందున్న పనసచెట్టుకి అయిదారు కాయలు కనిపించాయి. అవి పెద్దవి కావడానికి నెలరోజులు పడుతుంది. చెట్లవైపు చూసుకుంటూ వాకిలి వరకూ వెళ్లాడు. తలుపులు తీసే ఉన్నాయి. ఆ ఇంట్లో ఉండేది మాధవరావు ఒక్కడే. భార్యపోయి నాలుగేళ్లు అయింది. కొడుకు, కూతురు అమెరికాలో ఉంటారు. వంటరిగా ఉన్న మాధవరావుని చూస్తుంటే జాలి వేస్తుంది.

చలపతిని చూడగానే బొచ్చుకుక్కపిల్ల మొరగడం మొదలుపెట్టింది. జాకీ అని పిలవగానే తోక ఊపుకుంటూ వచ్చి నిల్చుంది.

మాధవరావు మంచంమీద పడుకుని ఉన్నాడు. మిత్రుడ్ని చూడగానే లేచి కూర్చున్నాడు. రా... కూర్చో. ఇంకా గుడికి వెళ్లలేదా? అడిగాడు.

'నువ్వు కనిపించి నాలుగు రోజులైంది. ఎందుకు రావడంలేదో కనుక్కుందామని వచ్చాను' అన్నాడు.

నాలుగు రోజులుగా జ్వరం. మందులు వేసుకున్నా తగ్గలేదు.

డాక్టర్ దగ్గరికి వెళ్లలేదా? ఇలాగే ఉన్నావా?

నిన్ననే వెళ్లాను. యూరిన్, బ్లడ్ టెస్ట్‌లన్నీ చేసి, మందులు వ్రాసిచ్చాడు. జ్వరం ఉన్నా తగ్గినట్లే తగ్గి, తిరిగి వస్తూనే ఉంది.


నీకు బంధువులు చాలామంది ఉన్నారనుకుంటాను. ఎవరినైనా తెచ్చి ఇంట్లో ఉంచుకోకపోయావా? ఒక్కడివే ఏం అవస్థపడతావు.

ఎవరి పనులు వాళ్లకుంటాయి. బాధ్యతలు మానుకుని ఎవరొస్తారు? ఏదో నేనే తిప్పలు పడుతున్నాను.

ఇంత పెద్ద ఇంట్లో నువ్వు ఒక్కడివే ఉండాలి. పోనీ ఎవరికైనా అద్దెకిస్తే కాస్త తోడుగా వుంటారు కదా? లేచినా, లేవకపోయినా చూసే దిక్కు వుంటుంది.

ఈ ఇంట్లో నా భార్య, నేనూ కలిసి నలభై సంవత్సరాలున్నాం. ఇక్కడే పిల్లలు పుట్టి పెరిగారు. ఉద్యోగాలొచ్చి వెళ్లిపోయారు. ఈ ఇల్లంటే రాధకి చాలా ఇష్టం. పరాయివాళ్లకి అద్దెకివ్వడం నాకు ఇష్టంలేదు.

ఊర్లో నేనొక మిత్రుడ్ని ఉన్నానన్న సంగతి మరిచిపోయావా? మా చెల్లాయి ఉన్నన్నాళ్లూ నిన్ను చూసుకుంది. ఇపుడెవరు చూస్తారు. ఇక్కడ ఒంటరిగా ఉండి అవస్థలు పడేకన్నా అమెరికా వెళ్లి అక్కడే ఉండవచ్చుకదా. కొడుకు, కోడలూ ఉన్నారు కదా!



రాధ పోయినపుడు వాళ్ల దగ్గరకొచ్చి ఉండమన్నారు. నేనే రానన్నాను. ఇక్కడున్న స్వేచ్ఛ, స్వాతంత్ర్యం అక్కడుంటాయా చెప్పు, వాళ్ల ఉద్యోగాలకి వాళ్లు వెళ్లిపోతారు. పిల్లలు స్కూళ్లకి వెళతారు. నాతో మాట్లాడేందుకు కూడా ఎవరూ ఉండరు. ఇక్కడ ఏమీ తోచకపోతే అలా గుడికి వెళ్లి కాలక్షేపం చేస్తాం. అక్కడ అలా కాదు. జరిగినన్నాళ్లూ ఇలాగే జరగనీ. ఆ తర్వాత చూద్దాం అన్నాడు.

నీకు జ్వరం తగ్గేవరకూ మా ఇంట్లో ఉండవచ్చు. ఎటువంటి అభ్యంతరం ఉండదు. అవసరమైతే ఫోన్ చెయ్యి. వస్తానంటూ బయలుదేరాడు చలపతి.

మాధవరావుకి ఆస్తి చాలా ఉంది. బ్యాంకులో ఉద్యోగంచేసి రిటైర్ అయ్యాడు. భార్య పోయినప్పటి నుంచి వంటరివాడయ్యాడు. కొడుకు అమెరికా నుంచి అన్నీ పంపిస్తాడు. అన్నీ ఉన్నాయి. దేనికీ లోటు లేదు. కాకపోతే వంటరివాడు. ఎవరినీ ఏ సహాయమూ అడగడు.

చలపతి గుడికి వచ్చేసరికి శేషావతారం, సుబ్బయ్యశాస్త్రి అప్పటికే అక్కడికి చేరుకున్నారు. కచేరీ మొదలైంది. మాధవరావు ఇంటికి వెళ్లి చూసి వస్తున్నానని చెప్పాడు. నాలుగు రోజులుగా జ్వరంట. కొంచెం ఫరవాలేదన్నాడు.

అలాగా పాపం... అంటూ ఇద్దరూ విచారం వెలిబుచ్చారు. నలుగురిలో ఏ ఒక్కరు రాకపోయినా వెలితిగానే అన్పిస్తుంది వారికి. ప్రతిరోజూ గుడిలో కలుసుకోవడం, లోకాభి



నెల్లూరు జిల్లా రచయిత్రి డా॥ పెళ్లకూరు జయప్రద సోమిరెడ్డికి మల్లెమాల రాష్ట్రస్థాయి సాహితీ పురస్కార సభ జరిగింది. పురస్కార కార్యక్రమంలో పాల్గొన్న అసోసియేట్ ప్రొఫెసర్ శ్రీ తప్పెట రామప్రసాదరెడ్డి, పురస్కారప్రదాత డా॥ మల్లెమాల వేణుగోపాలరెడ్డి, లయ... రాజేంద్రప్రసాద్. డి.ఎస్. హేచరీస్ ఎం.డి. ఎస్.వి.ఎన్. రెడ్డి, డా॥ పెళ్లకూరు జయప్రద సోమిరెడ్డి, డా॥ వరలక్ష్మి.

రామాయణం ముచ్చటించుకోవడం అలవాటు. ఆ రోజు మాధవరావు గురించి చెప్పుకున్నారు. ఎంత ఉన్నా ఏం ప్రయోజనం? నా అనేవాళ్లు దగ్గర లేరు. ఇప్పుడు చూడండి... వేళకు మందులిచ్చే వాళ్లు కూడా లేరు. ఎవరినైనా దగ్గర బంధువుల్ని పిలిపించుకోమని సలహా ఇచ్చాను. అవసరమైతే ఫోన్ చేయమని చెప్పాను అన్నాడు చలపతి.

మరో నాలుగు రోజులు గడిచినా మాధవరావు జ్వరం తగ్గలేదు. బాగా నీరసించిపోయాడు. విజయవాడలో ఉంటున్న మేనమామ కొడుక్కి ఫోన్ చేసాడు. ఇంట్లో తోడుగా ఉండేందుకు ఎవరినైనా పంపమన్నాడు.

అలాగే మామయ్యా, సాయంత్రానికల్లా ఫోన్‌చేసి చెబుతానన్నాడు. మధ్యమధ్యలో చలపతి వచ్చి చూసి వెళుతున్నాడు. ఆ రోజున సాయంత్రమే విజయవాడ నుంచి రాఘవరావు ఫోన్ చేసాడు. నాకు తెలిసిన వాళ్లు, దూరపు బంధువులు - భార్యాభర్తలు. పిల్లలిద్దరూ తాత, అమ్మమ్మ దగ్గరే ఉంటారుట. భార్యాభర్తలిద్దరూ వస్తారని చెప్పాడు.

అన్నట్లుగానే మర్నాడు ఉదయమే వచ్చారు వీరలక్ష్మి, ఆమె భర్త చక్రపాణి. వీరలక్ష్మి ఇంట్లోకి అడుగుపెట్టగానే చీరకొంగు లోపలికి దోపి ఇల్లు, వాకిలి శుభ్రంచేసింది. చక్రపాణి బజారు పనులు చూస్తున్నాడు. ఇంట్లో చిన్న చిన్న పనులు చేస్తుంటాడు. మాధవరావుకి ఏ మందులు వేసుకోవాలో చెప్పడంలాంటివి చూస్తున్నాడు.

మాధవరావు ఉదయం నిద్రలేవడం ఆలస్యం... పేస్ట్, బ్రష్ పట్టుకుని నిల్చుంటాడు చక్రపాణి. వీరలక్ష్మి గ్లాసునిండా కాఫీ కలుపుకుని తెలుస్తుంది. బాబాయిగారూ ఈరోజు టిఫినేం చేయమంటారంటూ అడుగుతుంది. ఏదో ఒకటి చెయ్యమ్మా. నానోటికేమీ సహించడం లేదు. మీరు తినేవి ఏవైనా చెయ్యమంటాడు. వంట సంగతికొస్తే ముందుగా మాధవరావుని అడగడం, ఆయన మీ ఇష్టం అనడం పరిపాటై పోయింది.

వేళకు కాఫీ, టిఫిన్, భోజనం అన్నీ సమకూరుస్తున్నారు. ఇపుడు మాధవరావుకి ప్రాణం హాయిగా ఉంది. ఆరోగ్యం కొంచెం కుదుటబడింది.

పిల్లల్ని చూసి చాలా రోజులైందంటూ వెళ్లారు భార్యాభర్తలు. ఆ రెండు రోజులూ మాధవరావే చెయ్యికాల్చుకున్నాడు. అనుకోకుండా ఊడిపడ్డారు ఆయన బావమరిది వైపు బంధువులు. నలుగురు పెద్దవాళ్లు, నలుగురు పిల్లలతో సహా దిగారు.

వీళ్లు ఇపుడే రావాలా? అనుకుంటూ... వంటావిడ, ఆమె భర్తా నిన్ననే ఊరు వెళ్లారు. రెండు రోజుల్లో వస్తామని చెప్పారని వారితో చెప్పాడు.

ఫరవాలేదు మనలో మనకేమిటి? నేనుండగా వేరే వంట మనిషెందుకంటూ వాళ్లలో ఒకావిడ స్నానంచేసి మడికట్టుకుని వంటిచేసి, అందరికీ వడ్డించింది. నాలుగు రోజులు గడిచినా వచ్చిన చుట్టాలు కదల్లేదు. స్వంత ఇంటి మనుషుల్లా ఏవి కావాలంటే అవి చేసుకుని తినడం, కావలసినంత వండడం, తిన్నంత తిని, మిగిలింది పారేయడం...

వీరలక్ష్మికి వంట్లో బాగాలేదు. నాలుగైదు రోజుల తర్వాత వస్తామంటూ ఫోన్ చేసాడు చక్రపాణి. మాధరరావు వేళకింత తినడం, తన గదిలోకెళ్లి పడుకోవడం చేస్తున్నాడు. ఇరవై నాలుగ్గంటలూ టీవీ పెద్ద సౌండ్‌తో పెడతారు. తెల్లవారిన దగ్గర్నుంచి రాత్రి పదకొండయినా

టీవీ ఆపరు. ఆ సౌండ్ వినీవినీ చెవులు బద్దలై పోతున్నాయి. ఫ్రిజ్ నిండా పాలు, పండ్లు, వాటర్ బాటిల్స్ పెట్టుకోవడం, ఇష్టం వచ్చినట్లు వాడు కోవడం. ఇల్లంతా పిల్లల అరుపులు, కేకలతో దద్దరిల్లిపోతోంది. ఇంట్లో ఉండాలంటేనే తల నొప్పిగా ఉంది మాధవరావుకి.

చాలారోజుల తర్వాత బయటికి వెళ్లాడు మాధవరావు. చలపతిరావింటికి వెళ్లాడు. అన్న య్యగారూ, కులాసానా అంటూ పలకరించింది లక్ష్మి.

మిత్రులిద్దరూ కబుర్లలో పడ్డారు. ఈలోగా కాఫీ గ్లాసులతో వచ్చింది లక్ష్మి. నీ చేతి కాఫీ త్రాగి చాలారోజులైందమ్మా అంటూ గ్లాసు అందుకున్నాడు. ఇంట్లో ఉన్న బంధువుల గురించి చెప్పాడు. ఇదివరకు లేని రాకపోకలు మళ్లీ మొదలుపెట్టారు. ఇన్నాళ్లూ మాధవరావు ఒంటరివాడని ఎవరూ రావడంలేదు. వంట కోసం, ఇంటికోసం ఇద్దరిని చేరదీయగానే చుట్టాలు ఊడిపడ్డారు. ఇంట్లో ప్రశాంతత లేదు. వాళ్లంతా ఎపుడు వెళతారోనని ఎదురు చూస్తు న్నానన్నాడు. బెల్లంచుట్టూ ఈగలు మూగడం సహజమే! మనమే మెలకువగా ఉండడం నేర్చుకోవాలి. అంతా మనవాళ్లే అనుకొని చేర దీస్తే రేపు మనల్నే ఇంట్లోంచి వెళ్లగొట్టినా వెళ్ల గొట్టవచ్చు. మరో రెండురోజులు ఓపికపట్టు. చూద్దాం... అన్నాడు చలపతి.

అక్కడొక గంట గడిపి మెల్లగా ఇంటికి చేరు కున్నాడు మాధవరావు. తలుపుకి వేసివున్న తాళంకప్ప చూసి హతవిధీ... అనుకుంటూ మామిడిచెట్టు క్రింద అరుగుమీద కూర్చు న్నాడు.

బయటికి వెళ్లినవాళ్లు తొమ్మిదిగంటలు దాటాక వచ్చారు. నువ్వు బయటికి వెళ్లాక అనుకోకుండా అలా బజారుకు వెళ్లాం. వచ్చే టప్పటికి కాస్త ఆలస్యమైంది. ఇదిగో చిటికెలో వంట చేస్తానంటూ కాంతమ్మ మడికట్టుకోవ డానికి వెళ్లింది.


నేను తీర్థయాత్రలకు వెళ్తున్నాను. రావడా నికి వారం పది రోజులు పడుతుందన్నాడు మాధవరావు.

మీరు నిశ్చింతగా వెళ్లి రండి బాబాయ్!... మీరు వచ్చేదాకా ఇంటిని జాగ్రత్తగా చూసుకొం టాం అన్నాడు సదాశివం.

బావమరిదికి ఫోన్ చేసాడు మాధవరావు. వాళ్లకీ మాకూ రాకపోకలు లేవన్నాడు బావ మరిది.

సదాశివం 'ఇక్కడే ఉద్యోగం వెతుక్కున్నాను. ఇక్కడే సెటిలైపోవాలనుకుంటున్నానన్నాడు. ఇంత పెద్ద ఇల్లు నువ్వొక్కడివే ఏం చేసుకుం టావు? వేరే ఇల్లు అద్దెకెందుకు? ఈ ఇంట్లోనే మేమూ ఉంటాం. నిన్ను కనిపెట్టుకుని ఉన్నట్లూ ఉంటుంది. మాకు మాత్రం నువ్వేం పరాయి వాడివి కాదుగా. నువ్వొక్కడివీ ఉండాలన్నా నీకు బాధగా ఉంటుంది. పిన్ని పోయాక నీ ఆలనా పాలనా చూసేవాళ్లు ఎవరున్నారు? అయిన వాళ్లంతా వదిలేసినా మాకు మాత్రం నిన్ను చూస్తుంటే ఇబ్బందిగా ఉంది బాబాయ్. నీకెం దుకు నిన్ను పువ్వుల్లో పెట్టి చూసుకుంటా' అని తన మనసులో మాట బయటపెట్టాడు సదా శివం.

మాధవరావుకి పచ్చివెలక్కాయ గొంతులో పడినట్లుగా ఉంది. ఉద్యోగం పేరుతో ఇంట్లో మకాం పెట్టాలనుకుంటున్నారు. వీళ్ల గురించి అటువైపు, ఇటువైపు బంధువులంతా వచ్చి ఇంట్లో తిష్టవేస్తారు. ఇల్లంతా వల్లకాడు చేసి పెడతారు.




అదే రోజు చక్రపాణి భార్యా పిల్లలతో సహా దిగాడు. స్కూళ్లకి వేసవి సెలవులు ఇచ్చారు. పిల్లలు మా దగ్గరే ఉంటామని పేచీ పెట్టారు. తప్పనిసరిగా తీసుకొచ్చామన్నారు. ఆ ఇల్లు ఒక సత్రంలాగా మారింది.

మాధవరావు రిటైర్ అయాడన్న మాటేగాని, మనిషిలో ఏమాత్రం ముసలితనం కనిపించదు. సూటూ బూటూ వేసుకుని, దర్జాగా యాభైఏళ్ల వాడిలాగా కనిపిస్తాడు. ఇన్నాళ్లూ ప్రశాంతంగా గడిపాడు. ఇపుడు వీళ్ల వల్ల మానసికంగా లేని వృద్ధాప్యం మీద పడేటట్లుంది. లేనిపోని తద్దినం ఇంట్లో తెచ్చిపెట్టుకున్నట్లుగా ఉంది. ఇల్లు విడిచి బయటికి వెళ్లాలంటే భయం. ఇంట్లో ఉండాలంటే నరకం. వీళ్లంతా నామీద ప్రేమతో కాదు... నా ఆస్తి చూసి ఇక్కడికి వచ్చారు. ఇన్నాళ్లూ ఒక్కరన్నా వచ్చి చూసినవాళ్లు గాని, పలుకరించినవాళ్లుగానీ లేరు. ఊరు వెళ్తున్నానని చెప్పి బయలుదేరాడు మాధవరావు.

ఉదయం పదిగంటలకు బయటకు వెళ్లాడు మాధవరావు. భోజనాల వేళకు ఎదురు చూసారు... రాలేదు. ఏ ఒక్కరూ ఫోన్‌చేసి కనుక్కోలేదు. వాళ్లమటుకు వాళ్లు తినేసారు. సాయంత్రం నాలుగు గంటలకే వేడి వేడి బజ్జీలు వండుకుని, టీ పెట్టుకుని తాగారు. ఏది కావాలన్నా వీరలక్ష్మి నిమిషాలమీద అమర్చి పెడుతున్నది. తిండికి కరువాచిపోయినట్లున్నారు.

సాయంత్రం ఆరు గంటలు కావస్తూండగా కారువచ్చి ఇంటి ముందు ఆగింది. ఇంట్లో వాళ్లంతా ఆత్రంగా బయటికి చూసారు. కారు డోర్ తెరుచుకుని ముందుగా మాధవరావు బయటకు దిగాడు. వెనుక సుమారు నలభై ఏళ్లున్న స్త్రీ దిగింది. ఇద్దరి మెడలో పూలదండలున్నాయి. మాధవరావు ఆమె చేయి పట్టుకుని నడిపించుకొంటూ వచ్చాడు లోపలికి.


ఎదురుగా నిలబడి చూస్తున్న వాళ్లంతా విస్తుపోయారు. ఏమిటిలా అవాక్కయిపోయా

రు... మీరంతా నా కోసం చాలా శ్రమపడుతున్నారు. మీ ఇళ్లూవాకిళ్లూ వదులుకొని నాకోసం వచ్చారు. ఇన్నాళ్లూ నేను వంటరివాడినని నామీద జాలి చూపించారు. రేపటి నుంచి మీ కెవరికీ నా గురించి బెంగపడవలసిన అవసరం లేదు. వేళకు కాఫీలు, భోజనాలూ అందించనక్కరలేదు. ఎన్నాళ్లని మిమ్మల్ని ఇబ్బందిపెడతాను చెప్పండి? అందుకే ఒక నిర్ణయానికొచ్చి ఈమెను పెళ్లిచేసుకున్నాను. ఈమె నా భార్య. రేపటి నుంచి నా అవసరాలన్నీ ఈమే చూసుకుంటుంది.

లలితా, రా... లోపలికి వెళదాం... అంటూ భార్యని తన గదిలోకి తీసుకువెళ్లాడు.

అందరి నోళ్లూ ఒక్కసారిగా మూతబడిపోయాయి. ఈ వయసులో ఈయనకి పెళ్లేమిటి?... వండిపెట్టడానికి ఇంట్లో వంటమనిషుంది. ఇంతమందిమి ఉండగా పెళ్లి చేసుకోవాల్సిన అవసరం ఏమొచ్చింది? మనం మూటాముల్లె సర్దుకోవాల్సిందే. వచ్చిన మహారాణీగారే అన్నీ చూసుకుంటుంది. మనకిక్కడ పనేముంది... ఇదంతా అనుభవించే అదృష్టం ఉంది. అందుకే ఆయన్ని బుట్టలో వేసుకుంది. పదరా పోదాం... అంది సదాశివం తల్లి.

ఇంటి అద్దె లేకుండా ఉండవచ్చులే అనుకున్నాం. చివరిదాకా కనిపెట్టుకుని చూస్తే ఈ ఆస్తి మనకే వస్తుందనుకున్నాను. మధ్యలో గద్దలా తన్నుకుపోవడానికి వచ్చింది. ఎవరి సొమ్ము ఎవరికి ప్రాప్తి ఉందో... మనకి దక్కనపుడు ఎందుకిక్కడ? రేపే వెళ్లిపోదామని నిర్ణయించుకున్నాడు సదాశివం.



జయంతి పబ్లికేషన్స్, హైదరాబాద్ వారి సౌజన్యంతో గుంటూరు జిల్లా రచయితల సంఘం ఆధ్వర్యంలో గుంటూరులో జరిగిన కార్యక్రమంలో 'డా॥ కె.ఆర్.కె. మోహన్ స్మారక సాహితీ పురస్కారం' స్వీకరిస్తున్న ప్రముఖ రచయిత శ్రీ కె.బి. కృష్ణ. చిత్రంలో పురస్కార ప్రదాతలు 'జయంతి' సంస్థ అధినేతలు శ్రీమతి & శ్రీ యస్వీ కృష్ణ జయంతి, ప్రముఖ కవి కొండ్రెడ్డి వెంకటేశ్వరరెడ్డి, డా॥ భూసురపల్లి వెంకటేశ్వర్లు, ఆకాశవాణి, విజయవాడ స్టేషన్ డైరెక్టర్ మంగళగిరి ఆదిత్యప్రసాద్, డా॥ పి.వి. సుబ్బారావు, డా॥ బీరం సుందరరావు ఉన్నారు.

పిల్లల్ని ఇక్కడే స్కూల్లో చేర్పించి, మకాం పెట్టాలనుకున్నాడు చక్రపాణి. అతని ప్లాన్ కూడా బెడిసికొట్టడంతో నీరుగారిపోయాడు.

మర్నాడు ఉదయం లలిత చీకటితో లేచి వాకిలి ఊడ్చి, ముగ్గులు వేసింది. ఇంట్లో పను లన్నీ చక్కబెడుతూంటే అంతా ముఖముఖాలు చూసుకున్నారు. వారి సహాయం లేకుండానే వంట ఇంట్లో పనులన్నీ చేసుకుపోతున్నది.

బాబాయ్! అద్దెకి ఇల్లు చూసి వచ్చాను. ఇంకా ఇక్కడే ఉండి నిన్ను ఇబ్బంది పెట్టడం దేనికంటూ ఆటో పిలుచుకొచ్చి తల్లితండ్రితో సహా ఎనిమిదిమంది జనాభా కదిలి వెళ్లిపో యారు. మా ఇద్దరికీ వంటమనిషి అవసరం లేదు. నేనే వంటచేస్తానంది లలిత. చక్రపాణి భార్యాపిల్లల్ని తీసుకుని ఉసూరుమంటూ వెళ్లా డు. వాళ్లంతా వెళ్లిపోయాక ఇల్లంతా నిశ్శబ్దం. ప్రశాంతంగా ఉంది. మాధవరావుని ఎంతో ప్రేమగా చూసుకొంటోంది లలిత.

మర్నాడు సాయంత్రం మిత్రులు ముగ్గురూ మాధవరావుని కలవడానికి ఇంటికి వచ్చారు. ఇంట్లో ఉన్న కొత్త మనిషిని చూసి ఎవరో బంధువు అనుకున్నారు. ఇల్లంతా నిశ్శబ్దంగా ఉంది. బంధువులెవరూ ఉన్నట్లు కనిపించలేదు.

మిత్రులు ఒకరి ముఖాలొకరు చూసుకు న్నారు. 'మీరు కూడా అవాక్కయ్యారా! ఈమె నా భార్య లలిత' అంటూ పరిచయం చేసాడు. నాకీ వయసులో పెళ్లెందుకు అనుకుంటు న్నారా? తోడు లేకపోతే వంటరితనం ఎంత నరకమో తెలుస్తుంది. ఈ ఆస్తి నేను కష్టపడి సంపాదించుకున్నది. నా పిల్లలకి నా ఆస్తి మీద ఎటువంటి ఆశా లేదు. వాళ్లే కావలసినంత సంపాదించుకుంటున్నారు. నా పిల్లలే నాకీ సలహా ఇచ్చారు. జీవితాంతం వంటరిగా ఎలా ఉంటావు? ఎవరినైనా పెళ్లి చేసుకోమన్నారు.

> **చిరునవ్వు**
> - ప్రేమను తెలిపే ప్రత్యేక భాష
> - విజయానికి ఒక రహస్యం
> - హృదయాలను గెల్చుకోగల ఆయుధం
> - నీ వ్యక్తిత్వాన్ని వికసింపజేసే మార్గం.
>
> అందుకే... నవ్వుతూ ఉండు.

లలిత ఈలోగా అందరకీ కాఫీ కలుపుకుని వచ్చింది.

'లలితకు ఇంతకు ముందే పెళ్లయింది. ఒక కొడుకు కూడా ఉన్నాడు. భర్త తాగుబోతు. బ్రతికినన్నాళ్లూ ఏడిపించుకుతిన్నాడట. చావుకి సిద్ధపడిందిట. పిల్లవాడి కోసం బ్రతకాలని నిర్ణయించుకుంది. భర్తకి విడాకులిచ్చేసింది. మంచి మనసుంది. కష్టం సుఖం తెలిసిన మనిషి. ఆమెకీ ఒక తోడు కావాలి. అందుకే ఆమె గతంతో నాకనవసరం. పెళ్లి చేసుకుందా మన్నాను. సరేనని ఇష్టపడింది. గుళ్లో పెళ్లి చేసుకున్నాం. పిల్లవాడిని హాస్టల్‌లో ఉంచి చదివించాలనుకుంటున్నాను. నేను చేసింది మంచి పనేనా? అవునో, కాదో మీరే నిర్ణయిం చండి' అన్నాడు.

ఈ సలహా నీకు మేం ఎపుడో ఇచ్చి ఉం డాల్సింది. మంచిపని చేసావు. రాబందుల్లా ఇంట్లో చేరి మకాంవేసిన వాళ్లకి బాగా బుద్ధి చెప్పావు. ఆరిపోయిన దీపాన్ని వెలిగించి వెలు గు నిచ్చావు. చాలా మంచిపని చేసావన్నారు మిత్రులంతా.

మిత్రుల మాటలతో కొండంత ధైర్యం వచ్చింది మాధవరావుకి.

లలిత, మాధవరావులు కొత్తబంధాన్ని ముడివేసుకుని హాయిగా కాపురం సాగిస్తు న్నారు. ●